# సమాజం లో చీడ పురుగు



★★★

శ్రీను కు మొదటి నుంచీ విలాసాలు, వినోదాలు అంటే చాలా ఇష్టం కానీ తన ఇంట్లో వాళ్ళు దానికి వ్యతిరేకులు

★★★


ఆరోజు పొద్దున్నుంచీ శ్రీనివాసు మనసు కుదురుగా లేదు. ఈ రోజు ఎలాగైనా ఒక వంద రూపాయలు సంపాదించవలసి వుంది. 'నేను వందరూపాయలు తెచ్చి మీ పార్టీలో కలుస్తాన'ని తన ఫ్రెండ్స్‌కి ప్రామిస్ చేశాడు. అన్న ప్రకారం వెళ్ళకపోతే వాళ్ళ దగ్గర తన పరువేం కాను. తనూ స్కూలుకి వెళ్ళాడే కానీ మనసు కుదురు లేదు.

శ్రీనుకి మొదటి నుంచీ విలాసాలు, వినోదాలూ అంటే చాలా ఇష్టం. కానీ తన ఇంట్లో వాళ్ళు దానికి వ్యతిరేకులు. అక్క రాధ కాలేజీ చదువుకి వచ్చింది. అన్న పదవ తరగతికి వచ్చాడు. వాడి అదృష్టం కొద్దీ వాడు వేరే స్కూల్లో చదవటం వల్ల శ్రీను తన స్కూల్లో ఏం చేసినా చెప్పే వాళ్ళెవరూ లేరు. వాడు తల్లికేం చెబుతాడో అదే నిజం. చిన్నపిల్లాడు దూరం వెడితే ఏమై పోతాడోనని దగ్గర స్కూల్లో వేసుకుంది. వాళ్ళ అమ్మ ఈ ముద్దుల కొడుకుని. అయినా అస్తమానం స్కూలుకి వచ్చి చూడలేదుగా. అందుకే వాడేం చెబితే అదే నమ్ముతుంది. అందని ద్రాక్షపుల్లన అనే సామెతగా ఇప్పుడు పిల్లల్లో అసలీ మత్తుపానీయాల మీద ఎందుకని ఆంక్ష విధించారు. అసలవి దొరికినప్పుడు మజా చేస్తే ఎలా వుంటుంది. అదేమిటో తెలుసుకోవాలనే పట్టుదల పెరిగింది. వాళ్ళను కొన్నాళ్ళ బ్రాందీ షాపుల మీద నిషేధాన్ని తీసేయటం, అక్కడున్న పిల్లలకూ కొంత మందికి కుతూహలం పెరిగింది. ఎలాగైనా అందరూ డబ్బులు వేసుకుని అది రుచి చూడాలని నిర్ణయించుకున్నారు, ఒక వర్గం పిల్లలు.

అది మొగపిల్లల స్కూలే కానీ కోఎడ్యుకేషన్ కాదు. మళ్లీ వాళ్ళల్లో వాళ్లే ఒక నిబంధన పెట్టుకున్నారు. మరీ చిన్న పిల్లలు వస్తామన్నా మనకొద్దు- అపాలు తాగే వెధవలు, ఈ పాలను కక్కేరంటే మనకు రిస్కు' అన్నారు. వాళ్లలో కాస్త పెద్దాడు సూర్యం. అసలా స్కూల్లో చదువే టెన్త్ వరకూ వుంది. అంతా మగపిల్లలే కనుక ఏం చేసినా వాళ్లిష్టం. అందులో ఈ గాంగ్ అబ్బాయిలంటే చాలా మందికి భయం. వాళ్ళా బుద్ధిమంతులని మనం అనుకొంటాం. వాళ్ళొట్టి చవటలని ఈ గాంగ్ వాళ్ళ ఉద్దేశ్యం. ఏది ఏమైనా శ్రీనుకి ఈ గాంగ్‌లో తిరగటమే ఇష్టం. వాళ్ళ ఒప్పందం ప్రకారం సెవెన్త్‌లోపు పిల్లలను వాళ్ళు తీసుకోరు. ఈ ఎనిమిదో క్లాసులోకి వచ్చిన శ్రీనుకి ఆ నిబంధన వర్తించదు. కనుక చాలా సంతోషంగా వుంది.

పొద్దున్నే వాళ్ళతో చెప్పాడు 'ఒరేయ్ అన్నలూ! నన్ను మీ జట్టులో చేర్చుకోండిరా. మీరేం చేసినా దానికి నేను రెడీ. నా వంతు డబ్బులు కూడా నేను తెచ్చుకుంటాను. అని వాళ్ళకు చెప్పాడు. దాని ఫలితమే సాయం

అడబాల రాజ్యలక్ష్మి



గ్రానికి తను వంద రూపాయలు సంపాదించుకుని వాళ్ళతో పార్క్‌కి వెళ్ళవలసి వుంది. ఎలా డబ్బు సంపాదించటం. నాన్నగారి జేబులో అంత దొరకదు. ఎప్పుడైనా ఐదు పది కొట్టేస్తూ వుంటాడు. దానికాయనంత పట్టించుకోడు. ఇప్పుడు వంద రూపాయలంటే కష్టమే. అమ్మ డబ్బు పెట్టే స్థలాలన్నీ వెతికినా చిల్లర తప్ప ఏమీ వుండదు. అక్క, అన్నల జామెంట్రీ బాక్సులు సోదా చేసినా దొరికేది చిల్లరే. ఎలా? ఇలా ఆలోచిస్తూ ఇంటి కొచ్చాడు. ఇల్లు నిశ్శబ్దంగా వుంది. తలుపు తెరిచే వుంది. తనను ఎవరూ చూళ్ళేదు. అటు ఇటూ చూసుకుంటూ లోపలకెళ్ళాడు. ఛీ! ఈ నాన్నగారి దగ్గర కొట్టేసిన డబ్బుల్లో కాసిని దాచినా బావుండేది. వెధవని, డబ్బులుంటే నిద్రపట్టదే. అందుకే ఆ కొట్టేసిన డబ్బులైపోయే వరకూ ఏ ఫ్రెండ్ ఎలా చేస్తే అలా సని ఖర్చు పెట్టేసేవాడు. ఇప్పుడొక్కసారి వంద రూపాయలతో పని వచ్చిందే. ఎలా? అనుకుంటూ లోపలికెళ్ళాడు. అమ్మ స్నానం చేస్తున్నట్టుంది. దొడ్లోంచి నీళ్ళ చప్పుడు వినిపిస్తోంది. అక్క వంటింట్లో ఏదో పని చేసుకుంటూ కూని రాగం తీస్తోంది. ఇంకెవరూ లేరు. చొక్కా విప్పుకుంటూ అలమరవంక చూశాడు. అంతే విప్పబోయిన చొక్కా మళ్ళీ తొడిగేసుకున్నాడు. అమ్మ చెవికమ్మలు అలమరలో తళతళా మెరుస్తున్నాయి. ఈరోజు కవిచాలు. తన పని జరగాలంటే ఈ పని చేయక తప్పదు. ఆ కమ్మలు చేతిలో వేసుకుని చప్పుడు లేకుండా బయటకు వెళ్ళిపోయాడు.

ఇంక వీటిని అమ్మి డబ్బు చేసుకోవాలి. వాడి జత పిల్లలందరు అప్పుడప్పుడు ఇలా చిన్నచిన్న నగలు తెచ్చి అమ్మి వాళ్ళ అవసరాలు తీర్చుకుంటూ వున్నారు. ఆ పనే తను ఈరోజు చెయ్యబోతున్న అందులో తప్పేమీ అనిపించ లేదు. వాడికి కాసీ మార్వాడీ కొట్టుకు వెళ్ళటానికి తోడు కావాలి. అది ఎవరూ? ఆ! మంచి ఐడియా. పొద్దున్నే తనకు రావాలని వుందని, డబ్బుల్లేవని ఏడ్చాడు. పాపం రాముడు. వాడిని తోడు తీసుకెళ్తే ఈ డబ్బులు ఇద్దరికీ సరిపోతాయి. ఇంకా మిగిలితే చక్కగా వాళ్ళముందు అందరి కంటే ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి తన ఆధిక్యత ను చాటుకోవచ్చు. ఆ ఆలోచన రాగానే ఉషారుగా రాముడింటి వైపు నడిచాడు.

✿✿ ✿✿ ✿✿

రాత్రి ఎనిమిది గంటలవుతోంది. సత్యన్నారాయణగారు ఆఫీసు నుంచి వచ్చేశారు. ఎక్కడో కాస్సేపు గడిపిన పెద్ద కొడుకు రఘు బాబూ ఇంటి కొచ్చేశాడు. ఇంటి పనులు ముగించుకున్న తల్లీ, కూతురూ గుమ్మం దగ్గరకొచ్చారు. అది వాళ్ళకు భోజనాల టైము. ఎవరి విధులు వారు ముగించుకుని– కరెక్టుగా ఎనిమిది గంటలకు ఆ కుటుంబ సభ్యులందరూ ఒక దగ్గర చేరి కబుర్లు చెప్పుకుంటూ సర్దాగా వేడి వేడి పదార్థాలతో భోజనం చెయ్యటం వారి అలవాటు. ఈ రోజు ఎనిమిది అయిపోయింది. కాని చిన్నాడు ఇంకా రాలేదు. వాడెంత అల్లరి వాడైనా చిన్నతనంలే అని సరిపుచ్చుకుంటూ వుంటారు. అయితే వాడు స్కూల్లో చేసే అల్లరేమిటో ఎవరికీ తెలీదు కానీ వాడు రోజూ సాయంత్రం ఐదారు గంటల మధ్య ఇంటికి చేరిపోతాడు. అటువంటిదీ రోజు అసలు రాకుండా ఏమైపోయాడు. అదీ వారి గాభరా.

'ఏమే! నువ్వెక్కడికైనా పంపించావా? సత్యం గారి గొంతు.

“అదేంటండీ, అలా అడుగుతారు. సాయంత్రాల్లో వాడసలు ఇంటికిరాందే' అంది, ఆ ఇల్లాలు. అప్పటికే ఆమాత్ర

★★★

చొక్కా విప్పుకుంటూ అలమర వంక చూశాడు. అంతే విప్పబోయిన చొక్కా మళ్ళీ తొడిగేసుకున్నాడు. అమ్మ చెవికమ్మలు అలమారలో తళా తళా మెరుస్తున్నాయి.

★★★

హృదయం కరిగి కన్నీరై ప్రవహిస్తోంది.

"ఆ! సర్లే ఏడవకు. వాడెక్కడికి పోతాడు! అని భార్యను మందలించారే కానీ ఆయనకు కూడా లోపల గాభరా వుంది. పెద్దాడు కాలుగాలిన పిల్లిలా ఇంట్లోకి బయటకూ తిరుగుతున్నారు. రాధ తనకు తెలిసిన శ్రీను ఫ్రెండ్సులో వాకబు చేసింది కానీ ఎవరూ ఏమీ చెప్పలేక పోయారు. ఈలోపు ఎందుకో అటూ ఇటూ తచ్చాడుతున్న రఘు కంటికి ఆ చీకట్లో ఏదో కనిపించింది. దగ్గరకు వెళ్ళి చూశాడు. అదీ శ్రీను బాగు.

'అమ్మా, తమ్ముడోసారి ఇంటికొచ్చాడే'

'ఏడీ!ఏడీ! అని అందరూ ఒక్కసారి లేచారు.

తమ్ముడి బ్యాగు ఇక్కడుందమ్మా! అన్నాడు గేటు పక్క వేలు చూపిస్తూ. అది విని ఆవిడింకా గట్టిగా ఏడవటం మొదలుపెట్టింది.

'ఊరుకో' అంటూ భార్యను కసిరి సత్యంగారు వెళ్ళి ఆ బ్యాగు తీసుకొచ్చారు. 'ఊ! అయితే వీడో సారి ఇంటికొచ్చి వెళ్ళాడన్నమాట!' అనుకొన్నారు. స్వగతంగా ఎవరికీ వారే మనసులో మదనపడుతు న్నారు. క్రమంగా ఒకరితో ఒకరు మాట్లాడ్డం మానేశారు. వడ్డనకు సిద్ధంగా అమ్మాయి రాధ అమర్చిపెట్టిన కంచాలు, గ్లాసులూ ఎండి పోయాయి. నారిగారాలపట్టి, బంగారు కొండ వాళ్ళ దృష్టిలో చంటి వెధవా అయిన వారి చిన్నకొడుకు రాలేదే వాళ్ళెలా మెతుకుముట్టుకోగలరు. విచారం ఆకలిని జయిస్తుందేమో కానీ నిద్రను జయించలేకపోయింది. అందుకే ఎక్కడ కూర్చున్న వారక్కడే ఒదిగిపోయారు. సత్యంగారు మొదట నుంచీ వాలు కుర్చీలోనే వున్నారు. అందులో నుంచే ఆయన గురక విని పిస్తోంది. శారదమ్మగారి తలగడన మీదికి వాలిపోయింది. రఘు మెట్ల మీదకు కూర్చుని అక్కడే కునికిపాట్లు పడుతున్నాడు! ఎంతైనా ఆడపిల్లకు జాగ్రత్త ఎక్కువంటారు. అలాగే రాధ 'ఒరేయ్ రఘూ! అమ్మానాన్న అలసి పోయారు. మనం కునుకేస్తే ఎలారా. నువ్వు లోపలికిరా తలుపేద్దాం అంది.

'అమ్మో! తమ్ముడు రాకుండనా! అన్నాడు రఘు.

'మరెలారా! నాన్నగారు పోలీస్ కంప్లయింటన్నా ఇచ్చారు కాదు'

'ఏదీ! వస్తాడు వస్తాడు అని కదా



## మాధురీ పెళ్ళి?

బాలీవుడ్ నటీనటుల జన్మకుండలిని బట్టి భవిష్యత్తు చెప్పే స్టార్ జ్యోతిష్కులు బోలెడుమంది బొంబాయిలో వున్నారు. ఓ ప్రముఖ జ్యోతిష్కురాలు మాధురీ 5, 6 సినిమాలుచేసిన తరువాత పెళ్ళి చేసుకుని విదేశాలలో ఖచ్చితంగా సెటిలౌతుందని చెప్తున్నది.

మనం ఎదురు చూస్తున్నాం'

ఇంతలో రోడ్డు మీద నుంచి దృశ్యం కనిపించింది. ఎవరో రిక్షా మీదనుంచో మనిషిని ఈడ్చి క్రింద పారేసి వేగంగా రిక్షా తొక్కుకుంటూ వెళ్ళిపోయాడు.

'అక్కా! ఆ మనిషెవరో నాకు అనుమానంగా వుందే! అన్నాడు రఘు.

'దగ్గరకెళ్ళి చూసిరా' అంది రాధ.

'హమ్మో! నాకు భయం అన్నాడు రఘు.

రాధ లోపలికి వెళ్ళి టార్చి లైటు తెచ్చింది. ఇద్దరూ మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ దగ్గరకెళ్లారు. చూస్తే శ్రీను. సందేహం లేదు.

'హమ్మో! మన తమ్ముడేనా' అని ఏడుస్తున్నాడు రఘు.

'ఉండరా! గొడవ చెయ్యకు! అని దగరకు వెళ్ళి ముక్కు దగ్గర చెయ్యి పెట్టి చూసింది రాధ. శ్వాస ఆడు తోంది. అయితే వాడి దగ్గర ఏదో ఘాటు వాసన వేస్తోంది. అది వారి ద్దరూ ఎరగని వాసన. పిల్లాడి ఒంటి మీద గుడ్డలన్నీ చీలికలు, పీలికలుగా చినిగి పోయి వున్నాయి. ఇంకా నయం. మనం చూడకపోతే వీడి మీంచి ఏ లారీయో వెళ్తే చచ్చిపోయేవాడురా. ఏదీ కొస్త సాయం పట్టు. గుమ్మం దగ్గ రకు లాక్కుపోదాం ముందు. అంది రాధ! నాన్నగారిని పిలుస్తావే! అన్నాడు బెదురుతూ రఘు.

"ఒద్దురా! ఈ స్థితిలో వాణ్ణి చూస్తే అమ్మానాన్న బాధపడతారు. వీడు చేసిన పనేమిటో నాకు అర్థమ యిందిలే. వీడొట్టి అల్లరి వెధవకదా. ఎవరి దగ్గరో చేరి వీడు తాగాడురా. మనమే లోపల పడేద్దాంరా' అంది. అక్కకు జడిసిన రఘు వాణ్ణి మెల్లిగా కాళ్ళ దగ్గర పట్టుకున్నాడు. ఎలాగై తేనేం ఇద్దరూ కలిసి వాడిని లోపలకు తీసుకొచ్చారు. వాడు మగతలో ఏదో గొణుగుతున్నాడు. అమ్మానాన్న ఎక్కడ లేస్తారోనని భయపడుతూ, రాధ ఒక తడిగుడ్డ తీసుకొచ్చి వాడి శరీరం మీద శుభ్రంగా తుడిచింది. కాసిని మంచి నీళ్లు తెచ్చి పట్టించింది. తర్వాత ఆ అక్క తమ్ముళ్లు కూడా నిద్రపోయారు.

తెల్లవారు జామున మేల్కొన్న శారద మొదట కొడుకుని చూసు కుంది. ఆమెకు తన కోల్పోయిన నిధి దొరికినంత సంతోషంగా వుంది. వెళ్ళి కొడుకుని తడిమి చూసుకుంది. రాత్రే రాధవాడిని శుభ్రం చేయటం వల్ల ఆమెకేమీ అనుమానం రాలేదు.

'ఏమండీ! వాడొచ్చి పడుకున్నా డండీ! అంది. భర్తను కుదుపుతూ

'ఎవరూ! అన్నాడాయన బద్ధకంగా.

'అయ్యో! మీ సరాకు దొంగలెత్తుకుపోనూ. చిన్నాడండీ రాత్రి వాడి గురించి మనం ఎంత గాభరాపడ్డం.

'ఔను కదూ!'

రాధ లేచాక అడుగుదాం లెండి. బిడ్డ నాకళ్ళకు కనిపించాడు. అప్పట్టి ఏముందీ! నా బిడ్డ దొరికితే కొండకొస్తానని ఏడు కొండల వాడికి మొక్కుకున్నానండీ. అలాగే వూరి దేవతకు నిడిచేత 101 కొబ్బరి కాయలు కొట్టించాలండీ' అంటూ అంతలోకి అటుగా వచ్చిన కూతురుని గసిరేసింది. 'ఏమే! అంత కంగారు పడ్డాం కదా. వాడు రాగానే నన్ను లేపొద్దు.

'మీరు బాగా నిద్రపోయారమ్మా. నేనే తలుపు తీశాను' అంది. మరేమీ చెప్పకుండా.

'వెధవ ఎక్కడి పోయాడో' అని వాడి వళ్ళంతా నిమురుతూ ఉలిక్కి పడింది. 'ఏమిటో వీడి గుడ్డలిలా చిరిగి పోయాయి.

ఏ కొడుకేం తక్కువవాడా. ఎవ రితోటో ఫైట్ చేసి వుంటాడులే' అన్నారు సత్యంగారు కల్పించుకుంటూ. పోనీలే నాన్నగారు బాగా సర్దారు' అనుకుంది రాధ స్వగతంగా.

ఎవరి పనులు వారు ముగించు కుని బయటకెళ్ళి పోయిన తర్వాత పనులు ముగించుకుని శారద తీరుబడిగా అద్దంలో తన మోహం చూసు కుంది. 'అరె! చెవికమ్మలేవీ! నిన్న గాభరాలో మర్చిపోయానే. ఔను! నిన్న స్నానానికి వెళ్ళే ముందు అలమరలో వేగా పెట్టాను. ఇప్పుడని పెట్టుకొందాం! అని దర్జాగా నడుచుకుంటూ అల మార దగ్గరకు వెళ్ళింది. ఏవీ? ఇక్కడ లేవే! ఏమిటో మతి ఎక్కడ పెట్టి ఎక్కడనుకున్నానో అని ఇంకా నిడ వెతకటం మొదలు పెట్టింది. ఇల్లంతా తిరగబెట్టింది. మధ్యాహ్నమై పోయింది. కమ్మలు దొరకలేదు. ఏమిటో నా దురదృష్టం నిన్నంతా చిన్నాడి గురించి ఏడవటం సరిపో యింది. ఈ రోజీబాధ. ఇందుకే అంటారు పెద్దలు— పాముకు పోట- సందేహం. పదిచోట్ల అని. 'నిన్నె వరూ మనింటికి రాలేదే! అని గొణుక్కుంటూ వుంది ఆవిడ. అలసి పోయింది ప్రాణం. కాసిని మెతుకులు తిని అక్కడే పడి నిద్రపోయిందావిడ. అలికిడికి మెలుకువచ్చింది. అక్కడే తచ్చాడుతూ ఏదో సర్దుతోంది. రాధ.

'ఎంత సేపయ్యిందే వచ్చి'

'ఇప్పుడేనమ్మా'

'ఏమ్మా! నా చెవి కమ్మలు నిన్న అల మరలో పెట్టాను. నువ్వుగాని చూశావా'

'నేను చూడలేదమ్మా! నువ్వు సరిగా చూసుకున్నావా' అంది రాధ.

అమ్మో! ఇల్లంతా తిరగబెట్టానే తల్లీ. ఏమైపోయి వుంటాయంటావు'

రాధకేదో అనుమానమొచ్చింది. రెండూ రెండూ నాలుగన్నట్టు తోచింది. రాత్రి శ్రీను ప్రవర్తనా + అమ్మ కమ్మలు కనిపించక పోవటం తమ్ముడి అల్లరి తెలుసున్న రాధకు ఏదో అనుమానం బలపడసాగింది.

"అమ్మా! నేనొకటి చెప్తే నువ్వు తిట్టవుగా"

'ఏమిటో చెప్పవే!'

'తమ్ముడు రాత్రి బాగా తాగొచ్చా డమ్మా!'

'దానికీ, ఈ కమ్మలు పోవడానికి ఏమిటమ్మా సంబంధం'

'మరి వాడికి తాగడానికి డబ్బులె క్కడివే' అంది రాధ

'హవ్వ! ఎవరైనా వింటే నవ్విపో తారు. చంటి పిల్లాడు వాడు తాగటమే మిటో! నోరు మూసుకో. నాన్నగారు

(3వ పేజీ తరువాయి)

నములు ఎక్కడ ఆపాలి! అనుకుంది. ఆమెకేమీ తోచలేదు. అలాగే ఆమెకా రాత్రింక నిద్రలేదు.

** ** **

రోజులు గడుస్తున్నాయ్! అడపా తడపా శ్రీను చేసే దొంగతనాలు, తూలుతూ వచ్చే వైనాలు ఇంట్లో అందరికీ తెలిసిపోతున్నాయి. వీళ్ళేం చేస్తే ఈ పనులు మానతాడో ఎవరికీ అర్థం కావడం లేదు. క్రమంగా ఒక రితో ఒకరు చర్చించుకోవడానికి కూడా భయపడుతున్నారు.

ఆఖరికోరోజు వాడు ఆ స్థితిలో తండ్రి కంటిలో పడనే పడ్డాడు. ఆయన వెనకా ముందు చూడకుండా బెల్టు తీసుకుని వాళ్ళ బంగారు కొండను చితకబాదారు. ఆ దెబ్బలకు ముందు శారద బెంబేలెత్తి పోయింది. 'వాణ్ణి చంపేస్తారా ఏమిటి' అని వాడిని పొదివిపట్టుకుని లోపలకి నడిపించుకెళ్ళింది.

** ** **

ఈసారి రోజులూ నెలలేకాదు. సంవత్సరాల దొర్లిపోతున్నాయి. వాళ్ళ కుటుంబచరిత్ర, సాంప్రదాయం, అటు ఏడు తరాలు, ఇటు మూడుతరాల్లో వాళ్ళ కుటుంబ సభ్యుల్లో వ్యక్తులెవరికీ చెప్పకోవటానికి ఎటువంటి చరిత్రలు కావు. పెంపక లోపం అని చెప్తే వాళ్ళని విమర్శించటానికి అడుగు వేస్తే అరిగిపోతాడని అల్లారుముద్దుగా పెంచిన తల్లి అలాగని హద్దు మీరకుండా అదుపులో వుంచి క్రమశిక్షణకు మారుపేరుగా చూసుకున్న తండ్రి, చెడుచు



**నానాతో నోనో**

స్మితాపాటిల్ తర్వాత స్థానం స్మృతి మిశ్రాదేవని చాలామంది విశ్వాసం. ఎక్కువగా ఆఫ్ బీట్ చిత్రాలలో కనిపించే స్మృతి గతంలో మనీషాతో అమెను అక్కా అని పిలిచేంత సన్నిహితంగా వుండేదట. కానీ నానా పటేకర్‌తో ఈమెకు అఫైరుందన్న వార్తలు రావడంతో తనతో మాట్లాడడం మానుకుందనీ, తనకీ నానాకీ ఎలాంటి సంబంధం లేదనీ వాపోయింది.

క్యను గురించి మాట్లాడ్డమే కాదు విని కూడా ఎరుగని అక్క, అన్న మేనమామతో బాబాయ్‌గా వచ్చినా మంచే గాని చెడు చెప్పటం ఎరగని కుటుంబం. ఇన్ని కట్టుబాట్లు మధ్య, ఏమిటి వీడి ప్రవర్తన. ఆలోచించే కొద్దీ తల పగిలిపోతుంది. తన్న జవాబు దొకని ప్రశ్నయిది, ఆ కుటుంబ సభ్యులకు

తప్పచేసే వాడికి మొదటి తప్ప ఎంత భయమో తర్వాత అలవాటు పడిపోతాడు. అలాగే మొదట తప్ప జరిగిన రోజు ఆ కుటుంబం ఎంత భయపడిపోయిందో ఇప్పుడు వాళ్లకూ వాడి ఆగడాలు అలవాటై పోయాయి. పరిస్థితి ఎక్కడెగిపోయిందంటే ఇప్పుడు శారదకొకకటే భయం తన కడుపున ఇటువంటి త్రాష్టుడు పుట్టాడు అని, కుటుంబంలో అనుకోకూడదు. అందుకే ఇప్పుడామె కొడుకు తప్పని ఎత్తి చూపటం మానేసింది.

అమ్మ మొదట్లో ఆర్భాటం చేసింది కానీ, నేను చేసిందేం తప్పని. నా ఫ్రెండ్సందరూ చేసేదే నేనూ చేస్తున్నాను. అందులో ఎంత మజా వుంటుందో ఈ ఇంట్లో వాళ్ళకు తెలీదు. అన్నం తినటం, చదూకోటం, ఏ చిన్న ఆనందాన్ని అనుభవించకపోవటం అదే బుద్ధిమంతుల లక్షణం. అయితే ఆ బుద్ధిమంతనం తనకు ఒద్దనుకుంటాడు శ్రీను. ఏం నాన్నగారు తెచ్చే అంత జీతం వీళ్ళేం చేసుకుంటారు. నేను కాస్త పట్టుకుపోయినంత మాత్రాన వీళ్ళకేమి తరిగిపోదులే. అనుకుంటాడు వాడు. దొరికితే డబ్బు, లేకపోతే వస్తువులూ, ఇలా ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబం. ఆరోగ్యం పాడు చేసుకుంటున్న కొడుకు.

ఈ పరిస్థితి నెదుర్కొంటున్న సత్యంగారు, ఈ పరిస్థితిలో ఏం చెయ్యాల్లో తోచక, తలపగులగొట్టుకుని, ఆఖరుకు తలకాయ పగిలిపోయే బ్రెయిన్ ట్యూమర్‌తోనే గతించిపోయారు. ఇప్పడే కుటుంబాన్ని ఆదుకోవటం పెద్దాడివంతైంది. భర్తను పొట్టను పెట్టుకున్న చిన్నాడి అలవాట్లు, ఇప్పుడు పెద్దాడివేం చేస్తాయోనని మనసు పాడు చేసుకున్న శారద మంచం పట్టింది. అంతకు ముందే పెళ్ళి చేసుకుని వెళ్ళి పోయిన రాధ ఆ ఇంట్లో ఏ పాత్రాపోషించకుండా ప్రేక్షకురాలిలా వుండి పోయింది. కడుపు తీపి, కన్నందుకు బాధ్యత అనుకోవాల్సిన తల్లి దండ్రులిద్దరూ వాడికి లేకపోయేసరికి రఘు తన గమనం మార్చుకున్నాడు. వాడి భార్య తీరు వేరు. వాళ్లెవరూ శ్రీనుకి రక్త సంబంధకులు కారు. అన్నగారి మనసెప్పడైనా కరిగినా వదినెగారి ఆలోచనా వాడిని నడుపుతున్నది.

ఆ రకంగా దురలవాట్లలో వుండనుకున్న ఆనందం వల్ల వచ్చే అనర్థాలు ఎదుర్కొంటూ ఇప్పటి శ్రీను ఏకాకి అయిపోయాడు. ఇప్పుడు వాడు ఇంటికొచ్చినా అన్నం తిన్నావా బాబూ అనే వాళ్ళేలేరు. వాడు ఏం ఎత్తుకు పోతారో అని కాపలా కాచేవాళ్లే. ఆ రకంగా వాడు వాడి స్వంత ఇంటికే శత్రువైపోయాడు. ఏది మంచి చెడు, అనుకున్నప్పుడు తనకు జరిగిన చెడును తానే తెలుసుకోలేని శ్రీను ఇప్పుడు తలమకున్నప్పుడు తాగటానికి కాదు. కాస్త అన్నం కూడా ఎలా సంపాదించుకోవాలో తెలీక వీధిలో అందరి దగ్గర చెయ్యి చాపుతున్నాడని తెలిస్తే మనసు చాలించి మంచం మీద వున్న తల్లి తలపగిలి తనువు చాలించిన తండ్రి వాళ్లో రక్షించుకోటానికి మరోసారి పుడతారా? లేకపోతే వీడిని వాళ్ళ ఎదలో పొదువు కుంటారో కాలమే చెప్పాలి ●

